ఉచిత వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలి

కాచిగూడ, నవంబర్ 29: ఉచిత వివాహ పరిచయ వేదికను సద్వినియోగం చేసుకోవాలని విశ్వకర్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అడ్లూరి రవీంద్రాచారి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం విశ్వకర్మ ఫౌండేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. విశ్వ బ్రాహ్మణ యువతీయువకుల కోసం ఈ నెల 30వ తేదీన శాంభవి ఫంక్షన్‌హాల్ వెనుకభాగం, ఆరెమైసమ్మ దేవాలయం(కాళీమాత)బండ్లగూడలో మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 6.30 వరకు వివాహ పరిచయ వేదికను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల వారు ఈ పరిచయ వేదికలో పాల్గొన వచ్చని సూచించారు. ఇతర వివరాలకు 9848199744, 9246272749లో సంప్రదించాలి.

కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి



కార్మికుల సంక్షేమానికి అధికారులు కృషిచేయాలని కార్మిక శాఖ రాష్ట్ర అడిషనల్ కమిషనర్, సీఈఓ ఈ గంగాధర్ అన్నారు. శుక్రవారం హైద్రాబాద్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ స్పెషల్ సెల్ సభ్యుడు పి. రామారావు సీఈవో గంగాధర్‌తో కలిసి కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రామారావుతో పాటు సరోజ, ఈశ్వరమ్మ, సురేశ్, మాధవి, జ్యోతి, దయాకర్, ధర్మేందర్, జగన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

-మెహిదీపట్నం, నవంబర్ 29

సీసీ కెమెరాలతో అసాంఘిక కార్యక్రమాలకుచెక్

మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శరత్‌శ్యామ్, పోలీస్ అధికారులు

కాచిగూడ, నవంబర్ 29: నేరాలు, దొంగతనాలు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సెంట్రల్ పీస్ కమిటీ ఈస్ట్‌జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.శరత్‌శ్యామ్ అన్నారు. పీస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఈస్ట్‌జోన్‌లోని పలు పీఎస్‌ల ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లతో సమావేశాన్ని నిర్వహించిన శరత్‌శ్యామ్ మాట్లాడుతూ.. దేవాలయాలు, మసీద్‌లు,అపార్ట్‌మెంట్, బస్తీలు, పలు వ్యాపార సముదాయాల్లో తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా శాంతి భద్రతలను కాపాడడంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. అధ్యక్షుడు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలి

మాట్లాడుతున్న మేడి పాపయ్యమాదిగ తదితరులు

అంబర్‌పేట, నవంబర్ 29: ఎస్సీ వర్గీకరణపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా రాష్ట్రాలు ఎస్సీలను ఏబీసీడీలుగా చేసుకోవచ్చని ప్రకటించిందని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మేడి పాపయ్యమాదిగ అన్నారు. శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులకు డిసెంబర్ 1వ తేదీన పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించే బహిరంగ సభకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అనుమతి ఇప్పించడం పట్ల ఆంతర్యమేమిటని అ న్నారు. కిషన్‌రెడ్డి మాలల పక్షమా.. మాదిగల పక్షమా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాదిగలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులిజాల గెల్వయ్య, మంచాల యాదగిరి, పల్లేటి లక్ష్మణ్, గంటా సుదర్శన్, భీమ్, బొల్లం జ్యోతి, జీడి నర్సింహ, సంగపాక యేసోపు, బోడ రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో కార్పొరేటర్

అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం ఆయన కుటుంబ సభ్యులతో కలసి బ్రేక్ దర్శన్‌లో శ్రీవారికి పూజలు చేశారు.

– గోల్నాక, నవంబర్ 29

ఎంఈడీ, ఎంపీఈడీ సీట్ల భర్తీకి షెడ్యూల్

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 29: రాష్ట్రవ్యాప్తంగా ఎంఈడీ, ఎంపీఈడీ సీట్ల చివరి దశ భర్తీకి షెడ్యూల్ విడుదల చేసినట్లు టీజీ సీపీజీఈటీ-2024 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ.పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు అభ్యర్థులు వచ్చే నెల 2వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. వచ్చే నెల 3వ తేదీన వెరిఫికేషన్ వివరాలను వెల్లడిస్తామన్నారు. 3, 4 తేదీల్లో వెబ్‌ఆప్షన్లను ఎంపిక చేసుకోవాలని, 4వ తేదీన ఎడిట్ చేసుకోవచ్చన్నారు. ప్రాథమిక సీట్ల కేటాయింపు జాబితాను 5వ తేదీన విడుదల చేస్తామని, అభ్యర్థులు తమకు కేటాయించిన కళాశాలలో 9వ తేదీలోగా రిపోర్టు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఇతర వివరాలకు అభ్యర్థులు తమ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని సూచించారు.

కేసీఆర్ వల్లే తెలంగాణ

- తొలి సీఎం కేసీఆర్‌కు క్షీరాభిషేకాలు
- నిమ్స్‌లో పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నిమ్స్ దవాఖానలో ఎమ్మెల్యేలతో కలసి పండ్లు పంపిణీ చేస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, నవంబర్ 29 : తెలంగాణ ఉద్యమంలో భాగంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి 15 ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించింది. ఇందులో భాగంగా పంజాగుట్ట నిమ్స్ దవాఖానలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రులతో కలసి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అంబర్‌పేట బీఆర్ఎస్ నాయకులు పులిజాల గెల్వయ్య, వంజరి నాగరాజు ఉన్నారు.

రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో..

బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో రెడ్‌బిల్డింగ్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బి.వెంకటరెడ్డి, శ్రీరాములుముదిరాజ్, అఫ్రోజ్‌పటేల్, అరుణ్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్, పి.చంద్రశేఖర్‌గౌడ్, గోవిందు అర్జున్, వెంకటరమణరాజు, నవీన్‌యాదవ్, అనంతకృష్ణ, శ్రీనివాస్‌యాదవ్, సాయికుమార్, నరహరి, ఏడెల్లి శివ, కోట్ల సంతోష్, అడ్వకేట్ శ్రీహరి, టూషన్ శేఖర్, రమేశ్, కెంచె మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మెహిదీపట్నం, గుడిమల్కాపూర్‌లో..

కార్వాన్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆటలు ఇక సాగవని కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల బీఆర్ఎస్ ఇన్‌చార్జులు ఠాకూర్ జీవన్‌సింగ్, సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షా దివస్‌కు కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. అంతకు ముందు గుడిమల్కాపూర్‌లో బైక్ ర్యాలీని కార్వాన్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్ ప్రారంభించారు. అదే విధంగా మాసాబ్‌ట్యాంక్‌లో నాంపల్లి నియోజకవర్గం బైక్ ర్యాలీని నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్ గౌడ్ ప్రారంభించారు. గులాబీ శ్రేణులతో మెహిదీపట్నం, గుడిమల్కాపూర్‌లలో రోడ్లన్నీ గులాబీమయం అయ్యాయి.

బైక్‌ర్యాలీలో పాల్గొన్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు అశిష్‌కుమార్‌యాదవ్

బైక్‌ర్యాలీలో పాల్గొన్న గోషామహల్ బీఆర్ఎస్ నాయకుడు ఎం.ఆనంద్‌కుమార్‌గౌడ్.

తొలి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

గోషామహల్ నుంచి బీఆర్ఎస్ శ్రేణులతో బయలుదేరిన మనోహర్‌గైక్వాడ్ తదితరులు

దీక్షా దివస్‌లో పాల్గొన్న నాంపల్లి బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఆనంద్‌కుమార్‌గౌడ్, సి. సంజయ్, లక్ష్మీనారాయణ తదితరులు

దీక్షా దివస్ కార్యక్రమంలో పాల్గొన్న అంబర్‌పేట బీఆర్ఎస్ అధ్యక్షుడు సిద్ధార్థ్ ముదిరాజ్, నాయకులు లవంగు ఆంజనేయులు, మల్లేశ్‌యాదవ్ తదితరులు

గుడిమల్కాపూర్ చౌరస్తా నుంచి దీక్షా దివస్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు కె.సి.శేఖర్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్ తదితరులు



గుడిమల్కాపూర్ చౌరస్తాలో తొలి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్ తదితరులు

ఆసిఫ్‌నగర్ డివిజన్ నుంచి దీక్షా దివస్‌కు తరలివెళ్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నబత్తి లక్ష్మీనారాయణ తదితరులు

కార్వాన్ నుంచి బైక్ ర్యాలీతో వెళ్తున్న నియోజకవర్గం ఇన్‌చార్జి ఠాకూర్ జీవన్‌సింగ్

నాంపల్లి నుంచి బైక్ ర్యాలీగా వెళ్తున్న నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్

విద్యార్థులకు డాబర్ ఉత్పత్తుల పంపిణీ

అబిడ్స్, నవంబర్ 29 : రోగ నిరోధక శక్తిని పెంచడంలో డాబర్ చ్యవన్‌ప్రాష్ ప్రాముఖ్యతను సంతరించుకుందని డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ ఎంఆర్. అమిత్‌గార్గ్ అన్నారు. శుక్రవారం ఆయన తమ సిబ్బందితో కలిసి హబీబ్‌నగర్, అఫూపురాలోని టీఎంఆర్ జూనియర్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలలో 250మందికి డాబార్ చ్యవాన్‌ప్రాస్ గురించి అవగాహన కల్పించి, అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శీతాకలంలో దగ్గు, శ్వాసకోశ సమస్యలతో పాటు అనేక రోగాల బారిన పడే అవకాశం ఉన్నందున డాబర్ చ్యవాన్‌ప్రాష్ రోగ నిరోధక శక్తిని పెంచడంలో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

విద్యార్థులకు డాబర్ చ్యవాన్‌ప్రాష్ అందజేసిన ఆ సంస్థ మార్కెటింగ్ జీఎం ఎంఆర్ అమిత్‌గార్గ్

మహంకాళి ఆలయానికి మరమ్మతులు

లంగర్‌హౌస్ మార్కెట్‌లో ఉన్న బుజిలీ మహంకాళి ఆలయంలో శుక్రవారం బస్తీ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు సమావేశం నిర్వహించి ఆలయంలో మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోగి పరమేశ్, మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్, నాయకులు కృష్ణాయాదవ్, ఆకుల గోవర్ధన్‌రావు, అరవింద్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, నవంబర్ 29

ప్రభుత్వ వైఫల్యానికి గృహ నిర్బంధమే నిదర్శనం

పోలీసుల గృహనిర్బంధంలో ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు వినోద్‌యాదవ్

కాచిగూడ, నవంబర్ 29: గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాసాబ్‌ట్యాంక్‌లో తలపెట్టిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మోర్చా నిరసన కార్యక్రమానికి శుక్రవారం ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సి.వినోద్‌యాదవ్ వెళ్తుండగా కాచిగూడ పోలీసులు ఆయనను గృహ నిర్బంధం చేశారు. అనంతరం వినోద్‌యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వైఫల్యానికి ఈ గృహనిర్బంధం నిదర్శనమని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పోరాడే గొంతుకలను అణచివేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడేమేనని ఆయన మండిపడ్డారు.

రోడ్డును ఆక్రమించి, వ్యాపారాలు కొనసాగిస్తే చర్యలు

అక్రమ పార్కింగ్‌ను తొలగిస్తున్న కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఏఎస్సై తదితరులు

కాచిగూడ, నవంబర్ 29: రోడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం కాచిగూడ రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఫూట్‌పాత్‌పై ఉన్న ఆక్రమణలను ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, ఏఎస్సై అనిల్‌గౌడ్ సిబ్బందితో తొలగించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. కాచిగూడ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో ఆక్రమ పార్కింగ్‌తో స్థానికులు, వాహనదారులు, బాటసారులు, ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు చేపడుతున్న చర్యలకు స్థానికుల మద్దతు లభిస్తే రోడ్లపై వ్యాపారాలు చేసుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. బాటసారులు, వాహనాదారుల కోసం రోడ్లపై వ్యాపారాలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడితే 8712660646కు సమాచారం అందించాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక సిబ్బంది నారాయణరెడ్డి, అశోక్, సుబ్బారెడ్డి, నర్సింహులు, నరేశ్ పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 29: ఓయూ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకామ్, బీకామ్ హానర్స్, బీఎస్సీ, బీఎస్సీ హానర్స్, బీబీఏ, బీఎస్‌డబ్ల్యూ కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

ఎక్స్ సర్వీస్ మెన్ క్వాటర్స్‌ను క్రమబద్ధీకరించాలి

నాంపల్లి నియోజకవర్గం విజయ్‌నగర్ కాలనీలో ఉన్న ఎక్స్ సర్వీస్ మెన్ క్వాటర్స్‌ను క్రమబద్ధీకరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం హౌసింగ్ బోర్డు చైర్మన్ ఐవీ గౌతంను ఎమ్మెల్యే కలిసి చర్చించారు.

– మెహిదీపట్నం, నవంబర్ 29

టోలిచౌకిలో ఎమ్మెల్యే పర్యటన

ప్రజలకు అభివృద్ధి పనులను అందించడానికి జీహెచ్ఎంసీ అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శుక్రవారం నానల్‌నగర్ డివిజన్ టోలిచౌకి చౌరస్తాలో చేపట్టనున్న అభివృద్ధి పనుల కోసం డిప్యూటీఈఈ రామకృష్ణ, ఏఈ ఉదయ్‌లతో కలిసి ఎమ్మెల్యే స్థలాలను పరిశీలించారు.

– మెహిదీపట్నం, నవంబర్ 29